APTEL/25/A5250


మన రాజధాని

# రక్షణ

నిజం మా బలం

గుంటూరు | సంపుటి : 1 | సంచిక : 4 | పేజీలు : 8 | మంగళవారం 6 జనవరి 2026 | వెల : 4/-

## అమెరికాలో రోడ్డు ప్రమాదం: పాలకొల్లుకు చెందిన దంపతులు మృతి



అమెరికా వాషింగ్టన్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పాలకొల్లుకు చెందిన కృష్ణకిశోర్, ఆశ దంపతులు మృతి చెందారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారి కుమారుడు, కుమార్తె చికిత్స పొందుతు న్నారు. పది రోజుల క్రితమే స్వగ్రామం పాలకొల్లుకు వచ్చి వెళ్లిన ఈ కుటుంబం, మార్గమధ్యంలో దుబాయ్‌లో న్యూ ఇయర్ వేడుకలు జరు పుకున్నట్లు సమాచారం. ఇంతలోనే ఈ విషాద ఘటన చోటుచేసు కోవడం అందరినీ కలచివేసింది. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న కృష్ణకిశోర్ మృతితో పాలకొల్లులో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# సరైనోడు!



### 18 నెలల్లో గేర్ మార్చేసిన గుంటూరు
### సీఎం అనుకున్న విధంగా గ్రౌండ్లో రిజల్ట్స్
### డెసిషన్ కరెక్ట్... డెలివరీ పర్ఫెక్ట్
### గుంటూరు పుల్ కమిషనర్‌పై స్పెషల్ స్టోరీ
### రక్షణ ఎడిటర్ మరింత

రాజధాని అమరావతిలో భాగమైన గుంటూరు అభివృద్ధికి సరైన కమిషనర్ ఎంపికలో సీఎం చంద్రబాబు నాయుడు చూపిన దూరదృష్టి ఇప్పుడు ఫలితాలుగా మాట్లాడుతోంది. గత 18 నెలల్లో గుంటూరులో జరిగిన మార్పులు మాటల్లో కాదుడ గణాంకాల్లో కనిపిస్తున్నాయి. ఆరంభంలో ఉన్న అవరోధాలను దాటుకుని, వ్యవస్థను రీసెట్ చేసి, అధికార యంత్రాంగానికి స్పీడ్ పెట్టిన పులి శ్రీనివాసరావు నాయకత్వంలో గుంటూరు గేర్ మార్చింది. రూ.1000 కోట్లకు పైగా అభివృద్ధి అనుమతులు, 50 ఏళ్ల నీటి భద్రత, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ గుర్తింపు, ఆక్రమణల తొలగింపు, డ్రెయిన్ టు డ్రెయిన్ రోడ్లు, మిషన్ గ్రీన్ గుంటూరుఈ సమిష్టి చర్యలతో గుంటూరు అభివృద్ధి స్లో మోడ్ నుంచి ఫాస్ట్ ట్రాక్‌లోకి వచ్చింది. అందుకే ఇప్పుడు పార్టీ వర్గాల్లోనూ, ప్రజల్లోనూ ఒకే మాట వినిపిస్తోంది ఢ నిజంగానే సరైనోడు." శభాష్ పులి....



3







## 'ఆదరణ3' పథకం ద్వారా
# ఆధునిక పనిముట్లు

### బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తెస్తాం
### బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత



**విజయవాడ**

'ఆదరణ3' పథకం ద్వారా సాంకేతికతతో కూడిన ఆధునిక పనిముట్లు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. విజయవాడ రూరల్ గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ లో సోమవారం ఏపీ బెస్త సంక్షేమ అభివద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా బొమ్మన్ శ్రీధర్, డైరెక్టర్లు ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో తొలుత వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సవిత మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్లకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పూర్వ వైభవం తీసుకువచ్చి జనాభా దామాషా ప్రకారం నిధులు - మిగతా3లో



## ఈ ప్రపంచం డొనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లదు

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రపంచంలోని జనాభాను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు.
- ఎవరు రాజ్య విస్తరణకు ప్రయత్నించినా దాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేరు
- హిట్లర్, ముస్సోలినీ లాంటి వాళ్లు కూడా అలాంటి ప్రయత్నాలు చేసి కనుమరుగై పోయారు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# తెలుగు భాష మన బలం..

- తెలుగు రాష్ట్రాలు కలిసే నడిస్తేనే జాతి పురోగతి సీఎం చంద్రబాబు
- జల వివాదాలకు శాశ్వత పరిష్కారమే నా లక్ష్యం
- సాగునీటి విప్లవానికి బాట వేసింది ఎన్టీఆర్
- మాతృభాష పరిరక్షణ ప్రతి తెలుగువాడి బాధ్యత




**రక్షణ బ్యూరో అమరావతి**

తెలుగు రాష్ట్రాల ఐక్యతతోనే తెలుగు జాతి పురోగతి సాధ్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భాష, సంస్కృతి పరిరక్షణతో పాటు ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు శాశ్వత పరిష్కారం కనుగొనడమే తన లక్ష్యమని తెలిపారు. గుంటూరులో జరిగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో మాట్లాడిన సీఎం, తెలుగు భాష ఘన చరిత్రను గుర్తు చేస్తూ, సాగునీటి వ్యవస్థకు దిశానిర్దేశం చేసిన ఎన్టీఆర్ సేవలను ప్రశంసించారు. భాషే మన సంస్కృతి, మన అస్తిత్వానికి మూలమని, తెలుగువారంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాలు ఐక్యంగా ఉంటేనే తెలుగు జాతి అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలకు శాశ్వత పరిష్కారం కావాలన్నదే తన లక్ష్యమని, భాషాసాంస్కృతిక ఐక్యతతోనే సమస్యలన్నీ అధిగమించవచ్చని ఆయన అన్నారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు, గోవా గవర్నర్ పి. అశోక్ గజపతి రాజుతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తపాలా శాఖ రూపొందించిన ప్రత్యేక కవర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, "మనం రెండు రాష్ట్రాలుగా ఉన్నా తెలుగే మన మాతృభాష. తెలుగు వారంతా ఐక్యంగా ఉంటేనే ప్రపంచ స్థాయిలో గౌరవం పెరుగుతుంది. సాగునీటి వ్యవస్థకు బాట వేసింది ఎన్టీఆర్. ఆయన హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో కీలక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత నా హయాంలో కల్వకుర్తి లిఫ్ట్, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులు పూర్తయ్యాయి. కృష్ణా డెల్టా ఆధునీకరణతో నీటి పొదుపు సాధించి, తెలంగాణకు నీటి కేటాయింపులు చేశాం" అని వివరించారు. గోదావరి నదిలో ప్రతి ఏడాది వేల - మిగతా2లో

# ఘనంగా 3వ ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో ప్రముఖుల సందడి

గుంటూరులో ఘనంగా నిర్వహించిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్, ఇతర ప్రతినిధులు సంప్రదాయ పూర్వకంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, తెలుగు భాష ఔన్నత్యాన్ని, గొప్పదనాన్ని, ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పడంలో తెలుగు మహాసభలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. తెలుగు భాషను, తెలుగుదేశం పార్టీని విడదీయలేమని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాతే మన అమ్మ భాషకు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందని, అంతకు ముందు తెలుగు వారిని "మద్రాసీలు, సాంబారీలు" అని పిలిచే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహానేత స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కొనియాడారు. అదే ఆత్మవిశ్వాసాన్ని నేటి తరం వరకు తీసుకెళ్తూ, చంద్రబాబు నాయుడు ప్రపంచ స్థాయిలో తెలుగు వారి గౌరవాన్ని నిలబెడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, ప్రపంచ తెలుగు మహాసభల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు భాష, సంస్కృతి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తూ గుంటూరును మరోసారి తెలుగు ప్రపంచానికి కేంద్రంగా మార్చాయి.




# పూర్ణకుంభ పురస్కారం




**రక్షణ న్యూస్ గుంటూరు:** ఆంధ్రప్రదేశ్ తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ శరత్ చంద్ర (ఆర్.డి. విల్సన్)కు ఆంధ్ర శ్రీ పూర్ణకుంభ పురస్కారం ప్రదానం చేశారు. గుంటూరు నగరంలోని సత్య సాయి స్పిరిచ్వల్ ట్రస్ట్ ఆవరణలో శనివారం రాత్రి ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సాహిత్య విభాగంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. ప్రముఖ గాయకుడు, ప్రపంచ తెలుగు మహాసభల ఆహ్వాన కమిటీ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్ర రాయ్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, టీడీపీ నాయకుడు టి.డి. జనార్దన్ చేతుల మీదుగా శరత్ చంద్రకు పురస్కారం ప్రదానం చేశారు. సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన శరత్ చంద్ర ఇప్పటివరకు 400కు పైగా కథలు, 40 నవలలు రచించారు. సమాహారం, కమ్లి, క్వీన్ పేర్లతో కథా సంకలనాలను వెలువరించారు. ఆయన రచనలకు 75కు పైగా పురస్కారాలు లభించగా, గతంలో వసుమతి మాధవ సాహితీ పురస్కారం కూడా అందుకున్నారు. అమెరికా నుంచి అంతర్జాల వేదికగా తోటకూర ప్రసాద్ నిర్వహించిన తానా సాహితీ వేదికలో పలుమార్లు పాల్గొన్న ఆయన, ప్రభుత్వం తిరుపతిలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సభల్లోనూ పాల్గొన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహించిన తొలి ప్రపంచ స్థాయి సభల్లో కథా విభాగంలో వక్తగా పాల్గొన్నారు.


## 'ఆదరణ3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లు



-మొదటిపేజీ తరువాయి

కేటాయిస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. త్వరలోనే 'ఆదరణ3' పథకాన్ని ప్రారంభించి, ఆధునిక పనిముట్లు,టెక్నాలజీని అందిస్తామని చెప్పారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బీసీల కష్టాలను పాదయాత్రలో స్వయంగా తెలుసుకున్నారని కొనియాడారు. రాష్ట్రం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో అక్రమ కేసులు, వేధింపులు జరిగాయని, బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. అమరావతి రాజధాని పనులు, పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో ఎన్ఆర్జిఎస్ నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. పర్యాటక, పారిశ్రామిక రంగాల అభివద్ధిపై దష్టి పెడుతున్నామన్నారు. మత్స్యకారుల ధైర్యాన్ని అభినందిస్తూ, వారి వేట విరామ సమయంలో భతిని రూ. 10,000 నుండి రూ. 20,000 కు పెంచామని, ప్రమాద బీమాను రూ.5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచినట్లు గుర్తుచేశారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల ఆధునికీకరణ జరుగుతోందని, మెగా డిఎస్సీ ద్వారా బీసీ వర్గాలకు చెందిన వారికి ఎక్కువ ప్రయోజనం చేకూరిందని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని దీనిలో భాగంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడంతో పాటు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక వద్ధి సాధించే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అంతకుముందు డైరెక్టర్లుగా బెస్తా పవన్ కుమార్, బెస్తా శ్రీనివాసులు, బెస్తా మల్లికార్జున,బెస్తా మనోహర్, చంద్రశేఖర్, కరిమద్దెల భాస్కర్ రావు, కొడిపర్తి శ్రీధర్, మల్లె వెంకట సుబ్బయ్య, పి. అమరావతి, పి. తిరుమగళ్, పళని బొమ్మన, బెస్తా రామాంజనేయులు, సిహెచ్ సోమయ్య, టి. జి. రమేష్ బాబు లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఆప్కాఫ్ మాజీ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, బెస్త సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

# తెలుగు భాష మన బలం..




-మొదటిపేజీ తరువాయి

టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి వెళ్తోందని, ఆ నీటిని వినియోగించుకోవడంలో ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు తాను ఎప్పుడూ అడ్డు చెప్పలేదని, నదుల అనుసంధానం ద్వారానే రెండు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని అన్నారు.

**మాతృభాష పరిరక్షణ మన బాధ్యత**

తెలుగు భాషకు ఎంతో ఘన చరిత్ర ఉందని, దేశంలో ప్రాచీన హోదా పొందిన కొద్ది భాషల్లో తెలుగు ఒకటని సీఎం గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 10 కోట్లకు పైగా ప్రజలు తెలుగు మాట్లాడుతున్నారని, 40 దేశాల నుంచి ప్రతినిధులు ఈ మహాసభలకు రావడం భాష ప్రాభవానికి నిదర్శనమన్నారు. భాష అనేది కేవలం సంభాషణకే కాదు, సంస్కృతి, సంప్రదాయాలకు మూలమని చెప్పారు.

**తెలుగుకు వన్నె తెచ్చిన మహనీయులు**

అదికవి నన్నయ్య నుంచి అష్టదిగ్గజాలు, గురజాడ, శ్రీశ్రీ, దాశరథి వరకు అనేక మంది మహానుభావులు తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటారని సీఎం పేర్కొన్నారు. గిడుగు వెంకట రామమూర్తి వచన భాషను ప్రజల భాషగా మార్చారని, ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని విశ్వస్థాయిలో నిలబెట్టారని గుర్తు చేశారు.

**టెక్నాలజీతో భాష అభివృద్ధి**

ఉద్యోగాలకు ఇంగ్లీష్ అవసరమైనా, జీవితానికి మాతృభాష అవసరమని సీఎం వ్యాఖ్యానించారు. టెక్నాలజీతో భాష పరిరక్షణ మరింత సులభమవుతుందని, నాలెడ్జ్ ఎకానమీలో తెలుగు జాతి ముందుండాలని పిలుపునిచ్చారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్ పి. అశోక్ గజపతి రాజు, ఏపీ శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్న పాత్రుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం
## పీతల సుజాత



**రక్షణ న్యూస్, అమరావతి** రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దడమే సీఎం చంద్ర బాబు నాయుడు లక్ష్యమని, కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందిస్తోందని, 108 అంబులెన్సులు నిమిషాల వ్యవధిలోనే ప్రజలకు అత్యవసర సేవలు అందిస్తున్నాయని, వైసీపీ పాలనలో 108 సేవల పనితీరుపై కాగ్ తీవ్ర విమర్శలు చేసిందని, కొత్త టెక్నాలజీ, పూర్తి శ్రద్ధతో వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని వైసీపీ నాయకులు దుష్ప్రచారాలు మానుకోవాలని హెచ్చరిక చేశారు ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత. 104 సేవల ద్వారా ఇంటి వద్దకే వెళ్లి 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

## ప్రపంచ తెలుగు మహాసభలు సీఎం చంద్రబాబును కలిసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**రక్షణ న్యూస్, గుంటూరు :** మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొనేందుకు గుంటూరుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సీఎంకు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో గుంటూరు నగరంలోని కీలక ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## గవర్నర్‌కు ఘన స్వాగతం



**రక్షణ న్యూస్ గుంటూరు** గుంటూరు విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డికు ఘన స్వాగతం లభించింది. గుంటూరు ఐటీసీ హోటల్ వద్ద అదనపు ఎస్పీ హనుమంతు, ఆర్డీఓ శ్రీనివాసరావు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం బొమ్మిడాల నగర్ శ్రీ సత్య సాయి స్పిరిట్యుయల్ ట్రస్ట్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో సాయంత్రం 5 గంటలకు గవర్నర్ పాల్గొననున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక: బాపట్ల



బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారులు భూ సమస్యలు, సంక్షేమ పథకాలు, పౌర సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులు వినిపించారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు డీఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ లవన్న కూడా అర్జీల స్వీకరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ విజయలక్ష్మి, డీఈఓ డి. శ్రీనివాస్, సీపీఓ ఏ.ఎస్. రాజు, గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకటేశ్వరరావు, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, డీసీహెచ్ఎస్ పద్మావతి, డీఎం & హెచ్‌వో డాక్టర్ విజయమ్మ, సివిల్ సప్లయిస్ డీఎం శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి సహా వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

## ఓఎన్జీసీ గ్యాస్ లీక్‌పై సీఎం అలర్ట్

**రక్షణ న్యూస్, రాజోలు** రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో మాట్లాడిన సీఎం, ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంటలను వెంటనే అదుపులోకి తీసుకురావాలని, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పరిస్థితిపై నిరంతర సమాచారం అందించాలని స్పష్టం చేశారు. ఈ ఘటనపై నియోజకవర్గ మంత్రి సుభాష్ మరియు మంత్రి అచ్చెన్నాయుడు పరిస్థితిని సమీక్షించి అన్ని భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

రక్షణ
మంగళవారం 6 జనవరి 2026

# సరైనోడు.!



టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతిలో భాగమైన గుంటూరు నగర అభివృద్ధికి సరైన కమిషనర్ అవసరమని భావించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయ వర్గాల్లోనే కాదు, ప్రజల్లోనూ విస్తృతంగా ప్రశంసలు అందుకుంటోంది. గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా పులి శ్రీనివాసరావును ఎంపిక చేసిన సీఎం నిర్ణయం ఎంత సరైనదో గత 18 నెలల పనితీరు, గణాంకాలు స్పష్టంగా చెబుతున్నాయి. అందుకే నేడు గుంటూరులో ఒకే మాట మార్మోగుతోంది "సరైనోడు".

కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలో పరిపాలనా వ్యవస్థలో ఉన్న లోపాలు, పెండింగ్ పనులు, అలసత్వపు పని తీరుతో కొన్ని ఇబ్బందులు ఎదురైనా, వాటిని క్రమంగా అధిగమిస్తూ యంత్రాంగాన్ని పూర్తిగా తన నియంత్రణలోకి తీసుకున్నారు. పనితీరే ప్రమాణంగా పాలన సాగించడంతో "కమిషనర్‌తో పని చేయాలంటే పరుగులు తీయాల్సిందే" అన్న భావన కిందస్థాయి అధికారుల్లో స్థిరపడింది. అలసత్వానికి చోటు లేదని, బాధ్యత తప్పనిసరి అన్న సందేశం స్పష్టంగా వెళ్లడంతో గుంటూరు అభివృద్ధి నడక కాదుడ పరుగులు తీస్తోంది.

గత ఏడాదిన్నర కాలంలో గుంటూరు నగరంలో రోడ్లు, డ్రైన్లు, పార్కులు, త్రాగునీటి సౌకర్యాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి సుమారు రూ.1000 కోట్ల వరకు అనుమతులు సాధించడం నగర చరిత్రలోనే కీలక ఘట్టంగా నిలిచింది. దీనిని లెక్కలతో చూస్తే నెలకు సగటున రూ.55 నుంచి 60 కోట్ల వరకు అభివృద్ధి పనులు మంజూరైనట్లుగా, రోజుకు దాదాపు రూ.2 కోట్ల పెట్టుబడి నగరంలోకి ప్రవహించినట్లుగా అంచనా వేస్తున్నారు. రాజధాని అమరావతిలో భాగమైన గుంటూరు నగరం ఈ వేగంతో ఒక మహానగరంగా రూపుదిద్దుకుంటోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నగరవాసులకు రాబోయే అర్ధశతాబ్దం పాటు త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలనే దూరదృష్టితో సుమారు రూ.35 కోట్లతో 50 ఏళ్లకు సరిపడే సమగ్ర త్రాగునీటి ప్రాజెక్టును అమలు చేసే దిశగా చర్యలు చేపట్టారు. ఇది కేవలం ప్రస్తుత అవసరాలకే కాదు, భవిష్యత్ జనాభా వృద్ధిని కూడా లెక్కలోకి తీసుకున్న ప్రణాళిక కావడం విశేషం. అదే సమయంలో రోడ్లపై గోతుల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను శాశ్వతంగా తొలగించేందుకు నగర పరిధిలోని ఆర్‌అండ్‌బీ రోడ్లను జీఎంసీకి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం గుంటూరు అభివృద్ధికి కీలక మలుపుగా మారింది. స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లలో జాతీయ స్థాయిలో మునుపెన్నడూ లేని అత్యుత్తమ ర్యాంకులు దక్కించుకోవడం ద్వారా గుంటూరు నగర పాలక సంస్థ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఒక్కో డివిజన్‌కు ఒక శానిటరీ ఇన్‌స్పెక్టర్ కేటాయింపు, మైక్రో ప్యాకెట్ల వారీగా కార్మికుల రేషనలైజేషన్, రోజువారీ పర్యవేక్షణ వంటి చర్యలతో పారిశుధ్య విభాగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రధాన రోడ్లు, డ్రైన్లపై ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతూ వాటి తొలగింపును నిరంతర ప్రక్రియగా కొనసాగించడం వల్ల భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా నగర ప్రజలు పెద్దగా ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. డ్రెయిన్ టు డ్రెయిన్ రోడ్ల నిర్మాణం, రోడ్డు పక్కన మొక్కలు నాటేందుకు ప్రత్యేక రింగుల ఏర్పాటు ద్వారా ఆధునిక పట్టణ ప్రణాళికకు నాంది పలికారు. 'మిషన్ గ్రీన్ గుంటూరు' కార్యక్రమం ద్వారా ప్రజల నుంచే లోగో ఎంపిక చేసి, ఒక్క సీజన్‌లోనే సుమారు 5 లక్షల మొక్కలు నాటడం ద్వారా నగరాన్ని పచ్చదనం వైపు నడిపిస్తున్నారు. సెంట్రల్ డివైడర్లు, ప్రభుత్వ కార్యాలయాల గోడలపై ఆకర్షణీయమైన పెయింటింగ్స్, జిల్లా కోర్టు వద్ద న్యాయదేవత విగ్రహం, జిల్లా పోలీస్ కార్యాలయం ఎదుట ఏపీ పోలీస్ లోగో, యోగా స్టాట్యూ ఏర్పాటు వంటి చర్యలతో గుంటూరుకు నూతన శోభను తీసుకొచ్చారు. ప్రతి రోజు అవుట్‌డోర్ ఇన్‌స్పెక్షన్లతో అధికారుల్లో బాధ్యతాభావాన్ని పెంచుతూ, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అర్జీలను నేరుగా పరిశీలించడం ద్వారా పాలనలో అంకితభావాన్ని బలపరిచారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జీటీ రోడ్, జేకేసీ కాలేజీ రోడ్ అభివృద్ధి, ఇన్నర్ రింగ్ రోడ్ నుంచి సంజీవయ్య నగర్ గేటు వరకు బీటీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు తక్షణ ఉపశమనం లభించింది. మొత్తంగా చూస్తే ఇష్టం, అనుభవం, క్రమశిక్షణ, నిర్ణయాత్మక పాలన అన్న నాలుగు అంశాలు కలిసినప్పుడు పాలన ఎలా ఉండాలో గుంటూరు నగరం ఈ రోజు మిగతా నగరాలకు ఉదాహరణగా నిలుస్తోంది. సరైన సమయంలో సరైన వ్యక్తికి సరైన బాధ్యత అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయానికి ఇప్పుడు పార్టీ వర్గాల్లోనూ, ప్రజల్లోనూ ఒకే మాట వినిపిస్తోంది..

# ఏపీలో స్థానిక పోరు ఇంట్రెస్టింగ్



**విజయవాడ :** తెలంగాణలో లోకల్ ఫైట్ అయిపోయింది. నెక్ట్స్ ఏపీలో స్థానిక సమరానికి సమయం ఆసన్నమైందన్న టాక్ వినిపించింది. దీంతో ఏపీలోనూ స్థానిక ఎన్నికల న్యూస్ హాట్ టాపిక్ అయింది. స్టేట్ ఈసీ రివ్యూస్ లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ అప్ అన్నట్లుగా మార్చేశాయికానీ ఏపీలో పంచాయతీ పోరుకు ఇంకా టైమ్ పట్టబోతోందట. ఏపీలో స్థానిక పోరు ఇంట్రెస్టింగ్‌గా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతుంది. సరిగ్గా ఇదే టైమ్‌లో లోకల్ బాడీస్ గడువు కూడా దగ్గర పడుతోంది. దీంతో స్థానిక సమరంపై కూటమి సర్కార్ ఫోకస్ పెట్టిందన్న టాక్ వినిపించింది.. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్‌కు వెళ్లేందుకు ప్లాన్ చేస్తోందని కూడా ప్రచారం జరిగింది. స్టేట్ ఈసీ రివ్యూలు కూడా ఏపీలో లోకల్ ఫైట్‌పై ఆసక్తిని పెంచేశాయి. కట్ చేస్తే ఏపీలో ఇప్పట్లో పంచాయతీ ఎన్నికల పోరు జరిగే అవకాశం కనిపించడం లేదంటున్నారు. గడువుకంటే ముందే పంచాయతీ ఎన్నికలు పెట్టాలని ప్రభుత్వం భావించినా, కొన్ని కారణాల వల్ల ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదట. పంచాయతీల పునర్విభజన, విలీనం పూర్తికాకపోవడం ఎన్నికల నిర్వహణకు అడ్డుగా మారిందంటున్నారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి జనగణన ప్రారంభమవుతున్నందున పంచాయతీల విభజన జరగడం లేదని, దాంతో లోకల్ ఫైట్ ఆలస్యమయ్యే అవకాశం ఉందంటున్నారు. ఏపీలో పంచాయతీ పాలకవర్గాలకు 2026 ఏప్రిల్ 2వ తేదీ వరకు గడువు ఉంది. పాలకవర్గాల పదవీకాలం పూర్తయిన వరకు ఆ పంచాయతీ పరిధిలో మార్పులు, చేర్పులు చేయడం చట్టపరంగా కుదరదని చెబుతున్నారు. దీంతో జనవరిలో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ ఆలోచన మార్చుకుని..పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసిన తర్వాతే ఎన్నికలు పెట్టాలని నిర్ణయానికి వచ్చిందట. ప్రభుత్వ ఆలోచనల ప్రకారం వచ్చే ఏడాది జూన్ లేదా జులై నెలల్లోనే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. వాస్తవానికి మూడు నెలలు ముందుగా అంటే జనవరిలోనే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచనలు కూడా ఇచ్చింది. స్టేట్ ఈసీ కూడా ఎన్నికల సన్నాహాలు స్పీడప్ చేసింది. జనవరిలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. అయితే కొన్ని రాజకీయ అంశాలు..మరికొన్ని టెక్నికల్ అంశాలు..పంచాయతీ పోరును లేట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది. ప్రభుత్వంలో పంచాయతీ పాలకవర్గాలు ఉన్నంతకాలం మార్పులు చేయరాదని చట్టం చేశారు. ప్రస్తుతం పంచాయతీల పునర్విభజనకు ఈ చట్టమే అడ్డంకిగా మారిందట. గత ఎన్నికల్లో వైసీపీ సర్పంచ్‌లను ఏకపక్షంగా గెలుచుకుంది. ఇప్పుడు కూటమి కూడా అదే స్థాయిలో విజయం సాధించాలని ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం కొన్ని రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి టీడీపీ, జనసేన నేతల నుంచి ప్రతిపాదనలు వెళ్లాయట. కొన్ని పంచాయతీల్లో విపక్షం బలంగా ఉండటంతో వాటిని రెండుగా విడగొట్టడం లేదా దగ్గరలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేయాలనే ప్రతిపాదన ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 150 ప్రపోజల్స్ వచ్చినట్లు చెబుతున్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం చేసిన చట్టంతో న్యాయ వివాదాలు తలెత్తే అవకాశం ఉండటంతో..ఏప్రిల్ 2వరకు వెయిట్ చేయాలని ప్రభుత్వం భావిస్తోందట. అప్పటి స్టేట్ ఈసీకి కొత్త కమిషనర్ వస్తాదని..కొత్త కమిషనర్ ద్వారానే ఎన్నికలు పెట్టాలనేది కూడా ఓ ఆలోచన అంటున్నారు. ఏదేమైనా ఏపీలో పంచాయతీ పోరు జూన్ లేదా జులైలోనే జరిగే అవకాశం ఉందన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది.

# కనిపించని టెన్షన్‌లో పయ్యావుల



**అనంతపురం :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దగా యాక్టివ్ గా లేరు. ఆయనకు ఆర్థిక శాఖ అప్పగించడంతో పెద్దగా బయట కనపించడం లేదు. అలాగే విపక్షాల విమర్శలపై కూడా పయ్యావుల కేశవ్ పెద్దగా స్పందించడం లేదు. తన పని తాను చేసుకుపోతున్నారు. ప్రతి నెల మొదటి తారీఖు వచ్చే సరికి రుణాలు తీసుకు వచ్చే బాధ్యతతో పాటు అనేక రకాలమైన వత్తిళ్లతో ఆయన కొంత పాలనాపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. అందుకే పయ్యావుల కేశవ్ పెద్దగా గతంలో మాదిరిగా యాక్టివ్ గా లేరని అంటున్నారు. పయ్యావుల తాను చూసే శాఖకు తాను తగిన న్యాయం చేయలేకపోతున్నానన్న ఆవేదనను కూడా సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కేశవ్ తెలుగుదేశం పార్టీలో ఓ సీనియర్ లీడర్. దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలోను పార్టీలో కీలక నేతగా ఎదిగారు. అయితే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఓడిపోతుంటే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన విజయాలు సాధిస్తూ వస్తున్నారు. పయ్యావుల పార్టీ ప్రతిపక్షంలో ఉన్న 2004, 2009 ఎన్నికల్లో మాత్రం విజయం సాధించారు ఆయన 1999, 2014లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఓడిపోయారు. 2014లో ఓడిపోయినా ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనప్పుడు పయ్యావుల కేశవ్ గొంతు బలంగా వినిపించేది. ఆయన పీఏసీ ఛైర్మన్ గా ఉండి కూడా 2019 లో తన గళాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినిపించడంలో ఎక్కడా తగ్గలేదు. 2024 లో ఆయన గెలిచి.. పార్టీ గెలవడంతో చంద్రబాబు నాయుడు కీలకమైన ఆర్థిక శాఖను పయ్యావుల కేశవ్ కు అప్పగించారు. పయ్యావుల కేశవ్ కు పద్దుల టెన్షన్ ఎక్కువగా ఉంది. ఈసారి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి సమానంగా తీసుకెళుతున్నారు. దీంతో రెండింటికీ నిధుల సర్దుబాటుకే సమయం సరిపోతుంది. ఎక్కువ సార్లు పయ్యావుల కేశవ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులతో పాటు రుణాలకు సంబంధించిన అనుమతులు కూడా పొందాల్సి ఉంటుంది. ఒకవైపు చంద్రబాబు, లోకేశ్ లు ఢిల్లీ వెళ్లి నిధుల కోసం తిరుగుతున్నా, పయ్యావుల కేశవ్ పై ఆర్థిక మంత్రిగా బాధ్యత ఉండటంతో ఆయన ఎక్కువ టెన్షన్ పడుతున్నట్లు తెలిసింది. పయ్యావుల అధికారంలో ఉన్నప్పుడు కంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే యాక్టివ్ గా ఉన్నారన్నది పార్టీ నేతలు సయితం అంగీకరిస్తున్న విషయం. పయ్యావుల పద్దుల టెన్షన్ ఈ టెర్మ్ అంతా కొనసాగే అవకాశముంది. అందుకే చంద్రబాబు కూడా పయ్యావుల విషయంలో చూసీచూడనట్లు వదిలేస్తున్నారని వినికిడి.


## బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్



బియ్యం ఉత్పత్తిలో భారత్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు అగ్ర స్థానంలో ఉన్న చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా అవతరించింది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం ఢిల్లీలో వెల్లడించారు. భారత్ 150.18 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేయగా, చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులకే పరిమితమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అభివృద్ధి చేసిన 25 రకాల పంటలకు చెందిన 184 కొత్త వంగడాలను మంత్రి విడుదల చేశారు. అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధిలో భారత్ గొప్ప విజయం సాధించిందని, ఇప్పుడు ప్రపంచ మార్కెట్లకు బియ్యాన్ని ఎగుమతి చేసే ప్రముఖ దేశంగా మారిందని అన్నారు. ఈ కొత్త వంగడాలను సాధ్యమైనంత త్వరగా రైతులకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చేందుకు పప్పుధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలోని గత 11 ఏళ్లలో 3,236 అధిక దిగుబడినిచ్చే వంగడాలకు ఆమోదం తెలిపినట్లు గుర్తుచేశారు. వాతావరణ మార్పులు, కరవు, నేలల లవణీయత వంటి సవాళ్లను తట్టుకునేలా ఈ కొత్త వంగడాలను రూపొందించినట్లు వివరించారు. ఒకప్పుడు ఆహార కొరత ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు ప్రపంచ దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే స్థాయికి చేరిందని చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. ఐసీఏఆర్, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ విత్తన కంపెనీల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన తెలిపారు.

## అత్యాచారం కేసులో దోషి..

## పెరోల్‌పై 15వ సారి బయటకు వచ్చిన డేరా బాబా



డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ 40 రోజుల పెరోల్ పొందడంతో సోమవారం సునారియా జైలు నుంచి విడుదల య్యారు. తన ఇద్దరు భక్తురాళ్లపై అత్యాచారం చేసినందుకు 20 సంవత్సరాల జైలు శిక్ష అనుభవిస్తున్న ఆయన, 2017లో దోషిగా తేలినప్పటి నుంచి పెరోల్‌పై బయటకు రావడం ఇది 15వ సారి కావడం గమనార్హం. పెరోల్ కాలంలో, ఆయన హర్యానాలోని సిర్సాలో గల డేరా ప్రధాన కార్యాలయంలో ఉంటారని ఆ శాఖ ప్రతినిధి మరియు న్యాయవాది జితేందర్ ఖురానా తెలిపారు. 16 సంవత్సరాల క్రితం జర్నలిస్టు హత్య కేసులోనూ గుర్మీత్ సింగ్‌ను కోర్టు 2019లో దోషిగా తేల్చింది. గతంలో 2025 ఏప్రిల్‌లో 21 రోజులు, 2025 ఆగస్ట్‌లో కూడా 40 రోజుల పెరోల్‌పై ఆయన బయటకు వచ్చారు. మరోవైపు గుర్మీత్ సింగ్‌కు పెరోల్ ఇవ్వడాన్ని సిక్కు సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి.

## అమెరికా నిర్బంధంలో వెనెజువెలా అధ్యక్షుడు



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అమెరికా సైనిక బలగాలు పట్టుకుని న్యూయార్క్‌కు తరలించిన ఘటన ప్రపంచవ్యాప్తంగా భారీ చర్చను రేపుతోంది. ఈ సంఘటనపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, అమెరికా తనను తాను ప్రపంచ పోలీస్‌గా భావించుకుని ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఏ దేశానికి అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించడానికి అర్హత లేదని, బలప్రయోగంతో తమ ఇష్టాలను రుద్దడం సరికాదని స్పష్టం చేశారు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం ద్వారానే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితి అస్థిరంగా ఉందని ఆయన చెప్పారు. బలప్రయోగాన్ని చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు అన్ని దేశాల సార్వభౌ మత్వాన్ని రక్షించాలని అన్నారు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలా చమురును అత్యధికంగా కొనుగోలు చేస్తున్న చైనా, ఈ ఘటనను ఏకపక్ష దురాక్రమణగా అభివర్ణిస్తూ అమెరికాపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ సంబంధాలను మరింత దిగజారుస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది.

## ఈ ప్రపంచం డొనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లదు



ప్రస్తుతం వెనెజువెలాలో నెలకొన్న పరిస్థితి ఈ ప్రపంచానికి మంచిది కాదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రపంచంలోని జనాభాను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. ఎవరు రాజ్య విస్తరణకు ప్రయత్నించినా దాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేరని ఖర్గే అన్నారు. హిట్లర్, ముస్సోలినీ లాంటి వాళ్లు కూడా అలాంటి ప్రయత్నాలు చేసి కనుమరుగై పోయారని చెప్పారు. కొంతమంది కుటిల ఆలోచనలతో ప్రపంచ శాంతిని చెడగొట్టేందుకు ప్రయత్నించడం మంచిది కాదని అన్నారు. భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య శాంతిని నెలకొల్పడంలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంప్ ఎప్పుడూ చెబుతుంటాడని, ఇప్పటివరకు దాదాపు 70 సార్లు ఈ విషయం చెప్పాడని తెలిపారు. ఈ ప్రపంచంలో తానే అత్యంత గొప్ప వ్యక్తినని, ఈ ప్రపంచం తనముందు మోకరిల్లుతుందనేది ట్రంప్ మాటలకు అర్థమని ఖర్గే చెప్పారు. కానీ ట్రంప్ ముందు మోకారిల్లాల్సిన అవసరం ఈ ప్రపంచానికి లేదని అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నామని, ప్రజాస్వామ్య పద్ధతిలోనే ముందుకు పోతామని వ్యాఖ్యానించారు. 'బతుకు, బతుకనివ్వు' అనేది నెహ్రూ పాలసీ అని, అదే మా పాలసీ కూడా అని చెప్పారు. ట్రంప్ మాట్లాడిన ఒక ఆడియో విన్నానని, 'మోదీకి నేనంటే గౌరవమని, నా మాట వింటాడని నాకు తెలుసు' అన్నది ఆ ఆడియో సారాంశమని ఖర్గే అన్నారు. అంటే మోదీ తన కంట్రోల్‌లో ఉన్నాడనేది దీని అర్థమా..? అని ఆయన ప్రశ్నించారు. మోదీ ఎందుకు ట్రంప్ ముందు బెండ్ అవుతున్నాడో తనకు అర్థం కావడం లేదని అన్నారు. ఇది దేశానికి ప్రమాదకరమని చెప్పారు. నిన్ను ప్రజలు ప్రధానిగా ఎన్నుకున్నది ట్రంప్ చెప్పినట్లు తలూపడానికి కాదని అన్నారు.



## లైన్ క్లియర్.. సాయిపల్లవి హిందీ డెబ్యూ సినిమా రిలీజ్‌పై క్లారిటీ!

మూవీ లవర్స్‌కు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ సాయిపల్లవి. ఈ కోలీవుడ్ అమ్మడు తెలుగు, తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఇక హిందీలో కూడా సాయిపల్లవి తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుందని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ నటిస్తోన్న మేరే రహో సినిమాలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేశారు మేకర్స్. తాజాగా కొత్త రిలీజ్ డేట్ ఫైనల్ చేశారన్న వార్త బయటకు వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మేరే రహో చిత్రాన్ని జులై రెండో వారంలో విడుదల చేయబోతున్నారట. రిలీజ్ డేట్‌పై మేకర్స్ రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి సాయిపల్లవి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హిందీ డెబ్యూ మూవీ ఈ ఏడాది సెకండాప్‌లో థియేటర్లలో సందడి చేయనుందన్న వార్తను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. 2025లో తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సాయిపల్లవి. ఈ భామ ఖాతాలో మరో మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రామాయణ ఉంది. ఈ మూవీ రెండు పార్టులుగా రాబోతుంది. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న మేరే రహో మూవీని సునీల్ పాండే డైరెక్ట్ చేస్తున్నాడు.



## మృణాళ్ ఠాకూర్‌ను హైదరాబాద్ పిలుస్తోందట.. ఇంతకీ ఎందుకో తెలుసా మరి?

టాలీవుడ్ హీరో అడివిశేష్ మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో డెకాయిట్ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. షనీల్ డియో కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. మేకర్స్ ఫైనల్‌గా ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ గురించి క్రేజీ అప్‌డేట్ షేర్ చేసింది మృణాళ్ ఠాకూర్. డెకాయిట్ ఫైనల్ షెడ్యూల్ పూర్తి చేసేందుకు తాను హైదరాబాద్‌కు వెళ్తున్నానని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఈ పోర్షన్‌తో మృణాళ్ ఠాకూర్‌కు సంబంధించిన పార్ట్ పూర్తి కానుంది. హైదరాబాద్ పిలుస్తోంది.. అంటూ మృణాళ్ ఠాకూర్ షేర్ చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రకాశ్ రాజ్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. డెకాయిట్ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌పై సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.



## 'వారణాసి' రిలీజ్ డేట్ ఫిక్స్ .. అంతర్జాతీయ వేదికపై అరుదైన రికార్డు దిశగా..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ అడ్వెంచర్ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించబోయే ఈ చిత్రం కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే 2027 సమ్మర్‌లో విడుదల చేస్తామని రాజమౌళి అధికారికంగా వెల్లడించగా, తాజాగా ఈ మూవీకి సంబంధించి రిలీజ్ డేట్ దాదాపుగా ఖరారైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం 2027 ఏప్రిల్ 9న 'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీరామ నవమి రోజున ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తే సినిమాకు మరింత ఆధ్యాత్మిక బలం చేకూరుతుందని టీమ్ భావిస్తున్నట్టు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సినీ వర్గాలు అంటున్నాయి. 'రామాయణం'లోని ఒక కీలక ఘట్టాన్ని ఆధారంగా చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు రాజమౌళి ఇప్పటికే వెల్లడించారు. ఇందులో మహేష్ బాబు శ్రీరాముడిగా కనిపించనున్నారని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆయన 'రుద్ర' అవతారంలో దర్శనమివ్వగా, ఆ లుక్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. కేవలం టైటిల్ గ్లింప్స్‌తోనే అంతర్జాతీయ స్థాయిలో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రమోషన్లు రిలీజ్‌కు రెండేళ్ల ముందే ఇంటర్నేషనల్ లెవల్‌లో మొదలయ్యాయి. తాజాగా ఈ మూవీ అనౌన్స్‌మెంట్ టీజర్‌ను పారిస్‌లోని ప్రతిష్ఠాత్మక 'లే గ్రాండ్ రెక్స్' థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. జనవరి 5న రాత్రి 9 గంటలకు బిగ్ స్క్రీన్‌పై ప్రత్యేక ఫార్మాట్‌లో గ్లింప్స్ ప్రదర్శన జరగనుంది. ఈ ఘనత సాధించిన తొలి ఇండియన్ సినిమాగా 'వారణాసి' చరిత్రలో నిలవనుంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, సృష్టి ఆవిర్భావం నుంచి వారణాసి నగర ప్రాధాన్యత, యజ్ఞ యాగాలు, గుహలు, మణికర్ణిక ఘాట్, చినమస్తా దేవి ఉగ్రరూపం వంటి అంశాలు కథలో కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో రామాయణంలోని ఒక ప్రధాన ఘట్టాన్ని కథలో మిళితం చేస్తూ, మహేష్ బాబు రుద్రుడిగా, రాముడిగా ద్వంద్వ అవతారాల్లో కనిపించనున్నారన్న టాక్ వినిపిస్తోంది.

Printed and Published by G. Narendra, Editor,1-4-55, Bapatla, Bapatla District.Phone: 8185 997507...